రెండు పూటలా పని రద్దు చేయాలి

ప్రజాశక్తి - పోడూరు

రెండు పూటలా పని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. శనివారం పోడూరులో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించటం కూలీలు తమ వద్ద వాపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయాలని, మజ్జిగ, ఒఆర్‌సెల్ ప్యాకెట్లు అందించాలని తెలిపారు. పని ప్రదేశంలో మందుల కిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. రెండు పూటలా పని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు వందల రోజులు పని కల్పించాలని, రూ.600 వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్, మండల నాయకులు ముడే మోజేష్, బొంతు శ్రీను, కె.సూర్యకాంతం పాల్గొన్నారు.

ఇంత బరితెగింపా

లంకల్లో ప్రభుత్వమే మట్టి తవ్వించడంపై

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

నిబంధనలు, కోర్టు ఆదేశాల ధిక్కరణపై

తీవ్ర ఆగ్రహం

చించినాడ పెరుగులంక భూముల్లో

తవ్వకాలు ఆపాలని ఆందోళన

ప్రజా పోరాటంతో లంకల నుండి వైదొలిగిన

పోలీసులు, యంత్రాలు

ప్రజాశక్తి - యలమంచిలి

గోదావరి లంక భూముల్లో పర్యావరణ చట్టాలు, నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వమే మట్టితవ్వకాలు చేపట్టడమేమిటని, దీనిపై హైకోర్టు స్టే ఉత్తర్వులను సైతం అధికారులు ఉల్లంఘించడం దారుణమని, ప్రభుత్వం, అధికారులు బరితెగించి వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

పేదలనుద్దేశించి మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

రాష్ట్రవ్యాప్తంగా దళితుల భూములను ఆక్రమిస్తూ పేదల పొట్టకొడుతున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. గత కొన్ని నెలలుగా మండలంలోని ఏనుగువానిలంక పరిధిలోని చించినాడ గ్రామంలో డి.ఫారం పట్టా భూములు, పెరుగులంకల కోసం పోరాటం సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఇతర నేతలతో కలిసి ఆ భూములను పరిశీలించారు. అనంతరం పేదల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. తమ వెంట వచ్చిన వందలాది మంది ప్రజలతో కలిసి పేదల భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేయాలని, వారికి కాపు కాస్తున్న పోలీసు యంత్రాంగం లంకల నుండి బయటికెళ్లాలని నినదిస్తూ నేతలు లంక భూముల్లోకి వెళ్లారు. అనంతరం అక్కడ మట్టి తవ్వకాలకు కాపలా కాస్తున్న పోలీసులతో మాట్లాడారు. లంక భూమిలో మట్టి తవ్వకూడదని, దీనిపై హైకోర్టు స్టే కూడా ఇచ్చిందని శ్రీనివాసరావు గుర్తు చేశారు. చట్టాలను కాపాడాల్సిన పోలీసులే ఇలా అక్రమ మట్టి తవ్వకాలకు పహారా కాయడం ఏమిటని నిలదీశారు. దీనిపై కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో పోలీసులు లంకల నుంచి వైదొలిగారు. అలాగే మట్టి తవ్వకాల్లో ఉన్న జెసిబిలు, టిప్పర్లు వెనువెంటనే లంకల నుంచి బయటకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహజ వనరులను దోచుకోవాలనే దుర్బుద్ధితో ముందుకు సాగుతుందన్నారు. హైకోర్టు స్టే ఆర్డర్‌ను సైతం ధిక్కరించి మట్టి తవ్వకాలు చేయడం బరితెగింపేనన్నారు. ఎవరైతే పట్టాదారులున్నారో పెరుగులంకలు కూడా వారికే చెందుతాయని గతంలో ల్యాండ్ కమిషనర్ తీర్పు ఇచ్చారని, అది ఈ ప్రభుత్వానికి, అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో లంక భూములను పేదలకు దక్కకుండా చేయాలని కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తున్నారని, అటువంటి వారికి రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పడానికి, అవసరమైతే ఆయా ప్రాంతాల్లో వారు చేస్తున్న దారుణాలన్నీ ప్రజలకు వివరించి వారిని ఓడించడం కోసం సిపిఎం తరపున పని చేస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ చించినాడలో పోరాటాలు కొత్త కాదని, గతంలో అనేక పోరాటాల్లో ఎంతోమంది ప్రాణత్యాగాలు చేయడం ద్వారా ఈ గ్రామానికి రాష్ట్రంలోనే ఒక ప్రాముఖ్యత ఉందని అన్నారు.

అక్రమాలకు పహారా కాస్తారా అంటూ పోలీసులను ప్రశిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఏ సమస్య పరిష్కారానికైనా పోరాటాలే శరణ్యమన్నారు. చించినాడలో ఈ పోరాటం లంక భూములను సాధించే వరకూ కొనసాగించాలని, దీనికి రాష్ట్ర, జిల్లా నాయకత్వం అండదండలు ఉంటాయని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ పెరుగులంక భూములు ఒక్క చించినాడ గ్రామంలోనే లేవని, సిద్ధాంతం నుంచి నరసాపురం రాజుల్లంక వరకూ అనేక వేల ఎకరాల్లో ఉన్నాయని, అవన్నీ పెద్దల చేతుల్లో ఉన్నాయని తెలిపారు. వాటి జోలికి పోకుండా కేవలం చించినాడలో 30 ఏళ్లుగా ఎస్‌సి, బిసి ఇతర పేదలు కలిసి సామూహికంగా సాగు చేసుకుంటున్న భూములపైనే ప్రభుత్వం కన్నేయడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం పెద్దలపక్షమో, పేదలపక్షమో తేల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జక్కంశెట్టి సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల విజయకుమార్, కె.క్రాంతిబాబు, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సిపిఎం సీనియర్ నాయకులు కేతా సూర్యారావు, లంకల సొసైటీ అధ్యక్షుడు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, ఐద్వా నాయకులు సరిపల్లి జయప్రభ, జిల్లెల్ల ప్రశాంతి, పొత్తూరు జ్యోతి, ముసుకూడి జయశ్రీ, చెట్టిమీ నాగమణి, కానేటి ప్రియాంక పాల్గొన్నారు.

పంచేందుకు పేదల భూములే ఉన్నాయా..!

ప్రజాశక్తి - పాలకోడేరు

భూమిలేని నిరుపేదలకు భూమి పంచడం పోయి, పేదల దగ్గర భూమి లాక్కుని పంచడం ఏమిటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాలకోడేరు కోటిగట్టు జగనన్న ఇళ్ల స్థలాలకు భూమిలిచ్చిన రైతులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు రామలక్ష్మి, సత్యనారాయణ, సాయిబాబాను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన భర్తను నమ్మించి సంతకాలు తీసుకుని అధికారులు భూమిని తీసుకున్నారని, అయితే పరిహారం రాదని చెప్పడంతో మనోవేదనతో భర్త మృతి చెందాడని రామలక్ష్మి కన్నీరు మున్నీరైంది. ఎకరానికి రూ.66 లక్షలు చొప్పున పరిహారాన్ని అందిస్తామని భూమి తీసుకుని ఆరు నెలల తర్వాత అసైన్డ్ భూమి అని అధికారులు నోటీసులిచ్చారని, నాలుగేళ్లవుతున్నా చిల్లిగవ్వ పరిహారం ఇవ్వలేదని బాధిత రైతు సాయిబాబా వాపోయారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019లో జగనన్న ఇళ్ల కోసం మండల కేంద్రంలో నిరుపేదల నుంచి భూమి సేకరించారన్నారు. నేటికీ ముగ్గురు పేద రైతులకు నష్ట పరిహారం అందకపోవడం దారుణమన్నారు. ఆరోజు నుంచి నేటి వరకు డబ్బులు ఇస్తామని చెప్పి ఇప్పుడు రాదని అధికారులు దాట వేయడం అన్యాయమన్నారు. వీరికి సెంటు భూమి కూడా లేదని, ఎలాంటి ఆధారమూ లేదని తెలిపారు. జగనన్న కాలనీలకు భూసేకరణకు నిలువ నీడకూడా లేని పేదల భూములే కన్పించాయా అని ప్రశ్నించారు. భూస్వాముల వద్ద ఉన్న భూములు మీకు కన్పించలేదా అని మండిపడ్డారు. భూమి లేని నిరుపేదలు అసైన్డ్ భూములను కొనుక్కోవడం నేరం కాదన్నారు. పాతికేళ్లగా అనుభవిస్తున్న భూములు పేదలకే చెందుతాయన్నారు. 2013 భూసేకరణచట్టం ప్రకారం పట్టాలు లేకపోయినా రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని గుర్తుచేశారు. చట్టాల్ని అమలుచేయాల్సిన అధికారులే తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నష్ట పరిహారం ఇవ్వకుండా భూమిలోకి అడుగుపెట్టనీయబోమని హెచ్చరించారు. శాంతియుతంగా పోరాడుతున్న రైతులకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. తక్షణం రైతులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ భూస్వాముల కనుసన్నల్లో అధికారులు పని చేయడం దారుణమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ జిల్లాలో అధికారుల తీరు విస్మయానికి గురి చేస్తుందన్నారు. పేద రైతులు 11 రోజులుగా పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. రైతు కుటుంబాలకు న్యాయం జరగకపోతే జిల్లావ్యాప్త ఉద్యమం చేపడతామన్నారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పేద రైతుల పోరాటానికి మద్దతు తెలుపుతున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల విజయకుమార్, కె.క్రాంతిబాబు, సిపిఎం మండల కార్యదర్శి శేషపు అశ్రియ్య, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి వైఎస్ఎన్.మూర్తి, నాయకులు సాంబమూర్తి పాల్గొన్నారు.

భూమిలిచ్చిన రైతులకు పరిహారం అందించాలని బాధితులతో కలిసి నినదిస్తున్న సిపిఎం రాష్ట్ర నేతలు వి.శ్రీనివాసరావు, మంతెన సీతారాం, జిల్లా నేతలు

సగం రోజులే 'ఉపాధి'..!

ద్వారకాతిరుమల మండలం ఎం.నాగుపల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

- యంత్రాల వాడకంతో తగ్గిపోయిన వ్యవసాయ పనులు
- కోత నుంచి నూర్పిడి వరకూ అన్నింటా యంత్రాలే
- పనుల్లేక వ్యవసాయ కూలీల పరిస్థితి దుర్భరం
- ఉపాధి హామీలోనూ ఏడాదికి సగం రోజులే పని
- రెండు జిల్లాల్లో కుటుంబానికి 50 రోజులు మించని పని దినాలు
- ఉపాధిహామీ చట్టం నిర్వీర్యంతో రోడ్డున పడనున్న పేదలు

వ్యవసాయంలో యంత్రాల వాడకం పెరిగిపోయింది. కూలీలకు వ్యవసాయ పనులు లేకుండాపోయాయి. ఇల్లు గడవడం కష్టతరంగా మారుతోంది. అండగా ఉండాల్సిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. కుటుంబానికి ఏడాదికి వంద రోజులు పనిదినాల కల్పన రెండు జిల్లాల్లో ఎక్కడా అమలుకాని పరిస్థితి నెలకొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో లెక్కలు చూస్తే ఇది స్పష్టమవుతోంది. ఒకపక్క ఏడాదికి 200 పనిదినాలు కల్పించాలని కూలీలు కోరుతుండగా, మరోపక్క ఉన్న పనిదినాలు సైతం కుదించేస్తున్న పరిస్థితి దారుణమని చెప్పొచ్చు. ఉపాధి లేక కూలీలు బతుకులు రోడ్డున

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉపాధి హామీలో జారీ చేసిన జాబ్‌కార్డుల సంఖ్య ప్రకారం లెక్కించినా ఏలూరులో 5.39 లక్షల మంది కూలీలు, పశ్చిమలో 1.55 లక్షల మంది మొత్తం సుమారు ఏడు లక్షల మంది కూలీలు ఉన్నారు. 3.39 లక్షల కుటుంబాలకుపైనే వ్యవసాయ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. ఈ కుటుంబాలన్నీ రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. వ్యవసాయ సాగులో యంత్రాల వాడకం పెరిగిపోయింది. కోత నుంచి నూర్పిడి వరకూ అన్నింటా యంత్రాలనే ఉపయోగిస్తున్నారు. నాట్లు సమయంలో వేరే రాష్ట్రాల నుంచి వలస కూలీలతో పట్టుమని పది రోజులు కూడా పనులు ఉండటం లేదు. దీంతో వ్యవసాయ కూలీలకు పనుల్లేకుండా పోయాయి. దీంతో కుటుంబం గడవడం భారంగా మారింది. వ్యవసాయ కూలీలలకు పనులు కల్పిస్తూ వలసలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఉపాధి హామీ చట్టం తెచ్చారు. ప్రతి కుటుంబానికీ ఏడాదికి వంద రోజులు పని కల్పించాలని చట్టం చెబుతోంది. వ్యవసాయ సాగులో యంత్రాల వాడకం పెరిగిపోవడంతో ప్రస్తుత పరిస్థితుల్లో వంద రోజులు పని దినాలు చాలవని, ఏడాదికి 200 రోజులు ఉపాధి హామీలో పని కల్పించాలని కూలీలు కోరుతున్నారు. అయితే కేంద్రంలోని మోడీ సర్కార్ కూలీల బాధను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకుంటుంది. ఇప్పటికే వేసవి అలవెన్సులు కుదించడం, రెండు పూటలా పని విధానం తేవడం, బడ్జెట్‌లో నిధులు తగ్గించడం వంటి చర్యలకు దిగింది. చట్టంలో పేర్కొన్నట్లుగా ఏడాదికి వంద రోజుల పనిదినాలు సైతం కల్పించకపోవడంతో కూలీల పరిస్థితి దుర్భరంగా మారుతోంది.

పశ్చిమలో ఏడాదికి 37 రోజులు, ఏలూరు జిల్లాలో 52 రోజులే పని

రెండు జిల్లాల్లో సరాసరిన పరిశీలిస్తే గడిచిన ఏడాది 2022-23లో సగం రోజులు కూడా పని కల్పించని పరిస్థితి నెలకొంది. ఏలూరు జిల్లాలో 2.78 లక్షల కుటుంబాలు ఉన్నాయి. కుటుంబానికి సరాసరిన పని కల్పించింది 52 రోజులు మాత్రమే. అదే పశ్చిమలో అయితే 37 రోజులే. రెండు జిల్లాల్లో సరాసరిన పరిశీలిస్తే కుటుంబానికి సగం రోజులు కూడా పని కల్పించని పరిస్థితి నెలకొంది. సగం రోజులకు సరాసరిన వచ్చిన కూలి రూ.250 లెక్కించినా ఏడాదికి కుటుంబానికి రూ.12,500 ఆదాయం మాత్రమే వస్తోంది. ఒక కుటుంబం ఈ సొమ్ముతో ఏడాది పొడవునా ఏవిధంగా బతకాలో ప్రభుత్వం చెబితే బాగుంటుంది. వ్యవసాయ పనులు లేకపోవడం, ఉపాధి హామీలో పనిదినాలు కుదించేయడంపై కూలీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు కూడా వేసవిలోనే అత్యధికంగా ఉంటున్నాయి. వర్షాకాలంలో పనులు చూపడం లేదు. ఇంట్లో 70 ఏళ్ల వృద్ధులు సైతం ఉపాధి పనికి వెళ్తే తప్ప బతకలేని పరిస్థితి నెలకొంది. ఏడాదికి 200 రోజులకు పనిదినాలు పెంచి ఉపాధి హామీ చట్టాన్ని మరింత పటిష్టం చేయకపోతే ముందుముందు వ్యవసాయ కూలీల బతుకులు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఏర్పడనుంది.

ఉపాధి పనులు పెంచాలి.. ★ ★ ★

భాస్కర్‌రావు, ఎం.నాగులపల్లి

వ్యవసాయంలో యంత్రాలు పెరిగిపోవడంతో పనులు ఉండటంలేదు. గతంలో ఆడ, మగ అంతా పనికి వెళ్లేవారు. ఆడవాళ్లకు పని ఉండటం లేదు. దీంతో కూలీల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. ఉపాధి హామీలో పని దినాలు పెంచి కచ్చితంగా పని కల్పించే విధంగా చేయాలి. రెండుపూటలా పని విధానం రద్దు చేయాలి.

కనీస వసతులు కల్పించకపోతే ఎలా.. ★ ★ ★

వీరవల్లి మంగ, ఉపాధి కూలీ

ఉపాధి పనుల వద్ద కనీస వసతులు కల్పించడం లేదు. ఎవరికైనా దెబ్బతగిలినా అంతే అన్నట్లు ఉంది. మజ్జిగ వంటివి కూడా ఇవ్వడం లేదు. ఉపాధి పనుల కల్పన పెంచి నికరంగా అమలు చేయాలి. కూలీలకు కనీస సదుపాయాలు కల్పించాలి.

పారిశ్రామికవేత్తలకు సులభతర సేవలు

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో సులభతర వ్యాపారం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలు స్థాపించుకునే పారిశ్రామిక వేత్తలకు సులభతర సేవలందించేందుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, పారిశ్రామికవేత్తలకు ఏవిధంగా ఉపయోగంగా ఉన్నాయో తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అధికారులు అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో సులభతర వ్యాపారం చేయడంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పారిశ్రామిక వేత్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచేసిన కలెక్టర్ మాట్లాడారు. పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి సింగిల్ విండో విధానం ద్వారా అన్ని అనుమతులూ ఆన్‌లైన్ ద్వారా ఒకే పోర్టల్‌లో సేవలందిస్తామన్నారు. అవగాహన కల్పించుకుని మీరు పొందిన లబ్ధిని వారికి వివరించాలని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొన్న వాటిని కూడా తెలియజేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి మాట్లాడుతూ పరిశ్రమల ద్వారా ఉత్పత్తి చేసే ఉత్పత్తులు నాణ్యమైనవిగా ఉండాలని సూచించారు. నాణ్యమైన ఉత్ప త్తులను విదేశాలవారు దిగుమతి చేసుకుంటారని తద్వారా విదేశ మారకద్రవ్యం మన దేశానికి వచ్చి దేశం అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి.ఆదిశేషు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ కె.వెంకటేశ్వరరావు, లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ ఆకుల లక్ష్మీ, డ్రగ్ కంట్రోల్ అధికారి మల్లికార్జునరావు, తమ శాఖలకు సంబంధించి పారిశ్రామిక వేత్తలకు వివిధ పథకాలు ఉన్నాయి, వాటిని ఏ విధంగా వినియోగించుకోవాలి తద్వారా ఏ విధంగా లబ్ధి పొందాలనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇఇ ఫీర్.అహ్మద్‌ఖాన్, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

రోగులకు మెరుగైన సేవలు

డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో రోగులకు మరిన్ని మెరుగైన సేవలందించేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏరియా ఆసుపత్రి కార్యకలాపాలపై నిర్వహించిన సమీక్షలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, ఇన్‌ఛార్జి ఆర్ఎంఒ డాక్టర్ నాయక్ హాజరయ్యారు. ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన పది పడకలతో కూడిన చిన్నపిల్లల స్పెషల్ వార్డు ఎస్ఎన్‌సియు పూర్తయిందని వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కోటీ 40 లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న జిల్లా స్థాయి ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ పూర్తి కావచ్చిందన్నారు. దీన్ని త్వరలోనే రోగులకు అందుబాటులోకి తీసుకు రావాలని మంత్రి ఆదేశించారు. ఖాళీగా ఉన్న శానిటేషన్ సూపర్‌వైజర్ పోస్టు భర్తీ చేయడంతో పాటు సెక్యూరిటీ గార్డ్ పోస్టు కూడా త్వరలోనే భర్తీ చేయాలని సూచించారు. ఆసుపత్రి పురోభివృద్ధికి ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ జిఆర్.రెడ్డి విరాళంతో ఆసుపత్రికి రెండు ఫ్రీజర్ బాక్సులు సమకూరాయని. వాటిని త్వరలోనే ఉచిత సౌకర్యార్థం అంకితం చేయనున్నట్లు సూపరింటెండెంట్ తెలిపారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా..

సిఐటియు విస్తృత ప్రచారం

జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా రామ్మోహన్ రాయ్

ప్రజాశక్తి - భీమవరం

కష్టజీవుల మధ్య చీలిక తెస్తున్న బిజెపి మతోన్మాద విధానాలను ప్రజలకు వివరిస్తూ జిల్లా అంతా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రాయ్ అన్నారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాయ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తన ఆర్థిక విధానాల ద్వారా ప్రజల మీద భారాలు మోపుతూ ఇబ్బందులు పెడుతోందన్నారు. మరో పక్క చరిత్రను వక్రీకరిస్తూ మతోన్మాద బీజాలను ప్రజల్లో నాటుతోందన్నారు. దీనిలో భాగంగానే విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తూ డార్విన్ సిద్ధాంతాన్ని తప్పని చెబుతోందన్నారు. శాస్త్రీయ విధానాన్ని పక్కన పెట్టి మూఢత్వాన్ని రుద్దుతోందన్నారు. ఢిల్లీలో క్రీడాకారులు చేస్తున్న పోరాటానికి సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపిందన్నారు. విశాఖ ఉక్కుపై ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ఇఎస్ఐ ఆసుపత్రుల సమస్యలపై ఆందోళన చేపట్టాలని సమావేశం నిర్ణయించిందని తెలియజేశారు. ఈ సమావేశంలో నాయకులు బి.వాసుదేవరావు, పివి.ప్రతాప్, కె.నాగేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వరరావు, ఎం.త్రిమూర్తులు, జవాది.శ్రీనివాస్, అజయ్‌కుమారి, కళ్యాణి, ఎం.ఆంజనేయులు, తెలగంశెట్టి సత్యనారాయణ, దక్షిణామూర్తి పాల్గొన్నారు.

హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆకుల.వెంకట శేష సాయి శనివారం స్వగ్రామం భీమవరం వచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ప్రధాన న్యాయమూర్తి స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనను కలిసిన వారిలో జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్‌రెడ్డి, ఆర్‌డిఒ దాసి రాజు, డిఎస్‌పి బి.శ్రీనాథ్, తహశీల్దార్ వై.రవికుమార్ ఉన్నారు.

చీఫ్ జస్టిస్ వెంకట శేష సాయికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా కలెక్టర్

బ్రిజ్‌భూషణ్ ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలి

భీమవరం కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

భేటీ బచావో, భేటీ పడావో అంటూ ఊదరగొడ్తున్న మోడీ మహిళా మల్ల యోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఎంపీ సభ్యత్వం తక్షణం రద్దుచేసి, అతనిని అరెస్టు చేయాలని ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ ఎపి మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద మహిళలు ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్‌ఒ కె.కృష్ణవేణికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి పుష్పకుమారి మాట్లాడారు. ఎన్నో రోజులుగా తమకు న్యాయం చేయాలని పోరాడుతున్న మహిళా మల్ల యోధులకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదైన వెంటనే నిందితులను తక్షణం అరెస్టు చేసి విచారణ చేపట్టాలని చట్టంలో స్పష్టంగా ఉన్నా బ్రిజ్ భూషను అరెస్టు చేయకపోవడం వెనుక మోడీ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. మహిళా రెజ్లర్లకు వారి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోడదాసి సరోజినీ, అన్నెపు లక్ష్మి, ఎస్.పావని, టి.దేవదర్శిని, పి.లక్ష్మి, అడపా దేవి పాల్గొన్నారు.

పాలిసెట్ - 2023 ఫలితాల్లో 'ఆదిత్య'కు ర్యాంకులు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఆదిత్యకు రాష్ట్రస్థాయి అత్యుత్తమ ర్యాంకులు దక్కాయి. పాలిసెట్ ఫలితాల్లో పాలకొల్లు ఆదిత్య స్కూలు విద్యార్థి రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంకు సాధించారు. రాష్ట్రస్థాయిలో 500 లోపు ర్యాంకులు ఆరుగురు విద్యార్థులు సాధించారని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్వి.రాఘవరెడ్డి తెలిపారు. ఎ.శివ కార్తీక్ రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంకు, ఎజివి.కార్తీక్ 77వ ర్యాంకు, పి.సాత్విక 212వ ర్యాంకు, కె.జాహ్నవి సాయి పార్వతి 217వ ర్యాంకు, జిఎస్ఎన్.మణికంఠ అభిల్ 312వ ర్యాంకు, వై.శ్రీచరణ్ 322వ ర్యాంకు సాధించారని తెలిపారు. డే స్కాలర్ విద్యావిధానం ద్వారా పాలకొల్లు ఆదిత్య స్కూలులో పదో తరగతి వరకు చదివి పాలిసెట్ - 2023లో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రిన్సిపల్ ఎన్.అయ్యప్పరాజు అభినందించారు.

నరసింహమూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - ఆచంట

వల్లూరు గ్రామానికి చెందిన, ఆదర్శమూర్తి, మాజీ సర్పంచి, వల్లూరి నరసింహమూర్తి 107వ జయంతి వేడుకలు వల్లూరులో ఆయన విగ్రహం వద్ద ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి తాళం శ్రీనివాసరావు మాట్లాడుతూ వల్లూరి నరసింహమూర్తిని ఆదర్శంగా తీసుకుని, ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఆయన వల్లూరు గ్రామానికి 1952 నుంచి 1971 వరకూ సర్పంచిగా 19 సంవత్సరాలు ప్రజలకు సుదీర్ఘ సేవలందించారని తెలిపారు. వల్లూరులో నరసింహమూర్తి హయాంలో హైస్కూల్, ప్రాథమిక ఉన్నత పాఠశాలలలో నిర్మాణాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. సర్పంచిగా వల్లూరు గ్రామానికి ఆదర్శంగా నిలిచి అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నేలపూడి బేబీ రామ్మోహన్‌రావు, ఎంపిటిసి ఆరిమిల్లి సుబ్బారావు, ప్రజాసంఘాల నాయకులు జోగి సత్యనారాయణ, ఇందుకూరి సత్యనారాయణ రాజు, బొర్రా ధర్మారావు పాల్గొన్నారు.

జస్టిస్ వెంకట శేషసాయికి సత్కారం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్ ఆకుల వెంకట శేషశాయిని ఆయనతో భీమవరం లూథరన్ హైస్కూల్లో పదో తరగతి (1977 బ్యాచ్) వరకూ చదువుకున్న బాల్యమిత్రులు శనివారం సత్కరించారు. బ్యాచ్ కన్వీనర్ బొండా రాంబాబు మాట్లాడుతూ బాల్యమిత్రుడు శేషసాయి ఇంతటి ఉన్నత పదవిని అలంకరించడం ఆనందంగా ఉందన్నారు. జస్టిస్ శేషశాయి మాట్లాడుతూ ఎంతటి ఉన్నతి పదవులు పొందినా బాల్యాన్ని, బాల్యమిత్రులను ఎలా మరచిపోగలనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల సత్యనారాయణ, బంగారు శేషు, ఎ.వెంకట కృష్ణారావు, పువ్వాడ బాబ్జీ, మిల్కా సింగ్, లాయర్ బాబ్జీ పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌ను వినియోగించుకోండి

ప్రజాశక్తి - ఉండి

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో డ్వాక్రా సిబ్బంది భాగస్వాములవ్వాలని జిల్లా డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్.వేణుగోపాల్ అన్నారు. శనివారం ఉండి పొదుపు స్వయం సహాయక సంఘం భవనంలో డ్వాక్రా ఎపిఎం, సిఎలతో వేణుగోపాల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సిబ్బంది కూడా భాగస్వామిగా చేరాలని ఆయన సూచించారు..

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి - గణపవరం

ఐదేళ్లలోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని గణపవరం పిహెచ్‌సి డాక్టర్ పి.సంతోష్ నాయుడు అన్నారు. శనివారం సరి పల్లి పంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు వేసవిలో ఎండ వల్ల వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం కొమ్మర, అర్ధవరం, గణపవరం నాలుగో సచివాలయం జరిగిన టీకాలు కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ఎస్.యోహాన్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం ప్రథమ గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు ఉత్సాహంగా జరుగుతున్నాయని గ్రంథాలయాధికారి వానపల్లి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం విద్యార్థులకు గారికిపాటి బాపయ్య శర్మ భారతదేశ ఆర్థిక వ్యవస్థపై పాఠాలు బోధించారు. ఎస్.సాల్మన్ రాజ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషులో శిక్షణ ఇచ్చారు. ప్రత్తి వీరస్వామి పిల్లలకు కథలు, పాటలు నేర్పించారు. మహాశివ బట్టు జనరల్ నాలెడ్జిపై ప్రశ్నలు వేసి జవాబులు చెప్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

వీరవల్లి శ్రీనివాస్‌కు సత్కారం

ప్రజాశక్తి - కాళ్ల

వీరవల్లి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న చెల్లుబోయిన శ్రీనివాస్

అంబేద్కర్ జిల్లాలో నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలకు తనను పిలవడం ఆనందంగా ఉందని టిడిపి రాష్ట్ర నాయకులు వీరవల్లి శ్రీనివాస్ చెప్పారు. ఈ మేరకు ఆయన శనివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎ1 సేవా సమితి సప్తమ వార్షికోత్సవం సందర్భంగా కిమ్స్ వైద్య కళాశాలలో అమలాపురం సౌజన్యంతో తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించామన్నారు. రక్తదాన శిబిరాన్ని రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ టిడిపి ఇన్‌ఛార్జి గంటి హరీష్ మాధురి, పశ్చిమగోదావరి జిల్లా నుంచి టిడిపి నాయకులు గంటా త్రిమూర్తులు, గుడాల శివనారాయణ, దొంగ శ్యాంప్రసాద్, కనక నరసింహస్వామి, దొంగ వెంకటేశ్వరరావు, గంగాధరరావు పాల్గొనరని వీరవల్లి శ్రీనివాస్ తెలిపారు.

నేరాలు.. ఘోరాలు..

రూ.23.70 లక్షల విలువైన సెల్‌ఫోన్లు రికవరీ

ప్రజాశక్తి - పాలకొల్లు

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనం కేసుల్లో 40 మోటార్ సైకిళ్ల, 158 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి యు.రవిప్రకాష్ చెప్పారు. పాలకొల్లు పోలీస్‌స్టేషన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్‌పి వివరాలు వెల్లడించారు. సెల్ ఫోన్ల విలువ రూ.23.70 లక్షలు ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 600 ఫోన్లు రికవరీ చేశామని, వాటి విలువ రూ.90 లక్షలు ఉంటుందని చెప్పారు. బాధితులకు సెల్‌ఫోన్లు అందించారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ముగ్గురిని మోటార్ సైకిళ్ల చోరీ కేసులో అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో నరసాపురం డిఎస్‌పి మనోహర్, పాలకొల్లు సిఐ డి.రాంబాబు, ఎస్ఐలు బాదం శ్రీనివాస్, ముత్యాల రావు, జయలక్ష్మి పాల్గొన్నారు.

తాటి చెట్టు మీద పడి రైతు మృతి

ప్రజాశక్తి - పెనుగొండ

తాటి చెట్టు మీద పడి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని సిద్ధాంతం శివారు ఘటాలదిబ్బలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం సాయంత్ర ఈదురుగాలులు రావడంతో వర్షం వచ్చేలా ఉందని సిద్ధాంతం గ్రామానికి చెందిన పులిమి రాము(62) పొలంలో ఉన్న ధాన్యం రాశులకు బరకం కప్పేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ధాన్యం రాశులపై బరకం కప్పుతుండగా ఈదురుగాలులకు తాటి చెట్టు అతనిపై పడడంతో తలకు బలమైన గాయమై రాము అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సిఐ జివివి.నాగేశ్వరరావు సంఘటనా స్థలానికి పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు తరలించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

కరెంట్ కోతలను నిరసిస్తూ జనసేన ధర్నా

ప్రజాశక్తి - కాళ్ల

వైసిపి ప్రభుత్వానికి పాలనపై అవగాహన లేక అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తోందని, దీంతో ప్రజలు, ఆక్వా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని జనసేన ఉండి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు అన్నారు. శనివారం జనసేన మండల అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు ఆధ్వర్యంలో కాళ్ల సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వేళాపాళా లేకుండా అనధికారికంగా కరెంట్ కోతలు విధిస్తున్నారని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు. ఉక్కపోత, వడగాల్పులతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. విద్యుత్ కోతలతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. స్థానిక నాయకులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించటం సరికాదన్నారు. ఇప్పటికైనా విద్యుత్ కోతలు నిలుపుదలచేసి, పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జెఇకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఇర్రింకి జగన్, ఆరేటి దిలీప్ కుమార్, అరిటాకుల సత్యనారాయణ, గడి రాము పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే లక్ష్యం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం పట్టణాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. ముందుగా రూ.40 లక్షలతో మావుళ్ళమ్మ అమ్మవారి దేవాలయం నుంచి వెంకటేశ్వర బుక్ డిపో వరకూ నిర్మించే బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షలతో రెస్ట్ హౌస్ రోడ్డు నుండి సింహాద్రి అప్పన్న గుడి వరకూ నిర్మించే బిటి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే రూ.39.40 లక్షలతో 13వ వార్డు యర్రంశెట్టి వారి వీధిలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు, సిసి డ్రెయిన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో ఒక పక్క అభివృద్ధి, మరో పక్క సంక్షేమం పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. అభివృద్ధి చేతల్లో చూపిస్తున్న తమ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు.

ఎంఎల్ఎ సహకారంతో పంచాయతీ అభివృద్ధి

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట గ్రామ పంచాయతీని ఎంఎల్ఎ రంగనాథరాజు సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆచంట గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశం సర్పంచి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరంగనాథరాజు సహకారంతో ఆచంట పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో భాగంగా మృత్యుంజయ కాలనీలోని రెల్లి కులస్తులకు కమిటీ హాల్ నిర్మాణం కోసం 3 సెంట్ల స్థలం కేటాయించామన్నారు. వెన్నవువారిపాలెం ఎస్‌సిలకు 3 సెంట్లు, అమూల్ బేబీ పాల సేకరణ కార్యాలయానికి సంబంధించి 3.5 సెంట్ల స్థలం కేటాయించినట్లు తెలిపారు. వంకతాళ్ల చెరువు, మానేవారిపాలెం, కోనపోతుగుంట, కసరత్తుగుంట, దొడ్డవారిపాలెం తదితర గ్రామాల్లో స్థలాలు కేటాయించి తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. మండల పరిషత్ తీర్మానాలకు వర్క్స్ కమిటీ పేర్లను తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి అడ్డాల పెద్దిరాజు, పంచాయతీ కార్యదర్శి జివిఎస్ఎల్ నరసింహారావు, వార్డు మెంబర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్య పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - పోడూరు

వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టిడిపి మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు అన్నారు. శనివారం పోడూరులో టిడిపి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికీ ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా తిరిగినప్పుడు మహిళలు, వృద్ధులు, యువత ఎన్నో సమస్యలతో ముందుకు వచ్చారని తెలిపారు. గ్యాస్ ధరలు, విద్యుత్ ఛార్జీల మోత, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయన్నారు. రాబోయే ఎన్నికల్లో సమస్యలకు సంబంధించి పరిష్కారాలను ప్రజల ముందు ఉంచే విధంగా టిడిపి కృసి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మైగాపుల శ్రీను, భూపతిరాజు సత్యనారాయణ రాజు, దాసరి రత్నరాజు, పాలవలస తులసీరావు, కుక్కల సత్యనారాయణ పాల్గొన్నారు.

27న మూడో ప్రాంతీయ సదస్సు

ఎపి జెఎసి అమరావతి నాయకుల పిలుపు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లా కలెక్టరేట్లో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులంతా ఈ నెల 27న ఏలూరు జిల్లాలో ఎపి జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మూడో ప్రాంతీయ సదస్సుకు హాజరుకావాలని ఎపి జెఎసి అమరావతి జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆయా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి జెఎసి అమరావతి జిల్లా ఛైర్మన్ ఎస్.శివశంకర్, ఆర్ఎస్ఎ జిల్లా కార్యదర్శి ఎం.రామ్‌ప్రసాదరాజు, ఎపిఆర్ఎస్ఎ కలెక్టరేట్ ప్రెసిడెంట్ వై.దుర్గాకిశోర్, జాయింట్ సెక్రటరీ వివి పెద్దిరాజు, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షులు సిహెచ్.రవి కుమార్, రాంబాబు, షా, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది జగన్, సాయి, రవికుమార్, గౌతమీ, కళ్యాణి పాల్గొన్నారు.

2008 డిఎస్‌సి ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

భీమవరం :2008 డిఎస్‌సి ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. 2008 టైం స్కేల్ ఉపాధ్యాయులు వైవి.రామకృష్ణ, బి.మురళీకృష్ణ, ఎం.వెంకటరమణ, ఎం.నాగన్నలు ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ కలిసి వినతిపత్రాన్ని అందించి సమస్యలను విన్నవించారు. మినిమం టైం స్కేల్‌లో పనిచేస్తున్న తమకు ఒకరోజు బ్రేక్‌తో జీతాలు 12 నెలల కాలానికి చెల్లించాలని, తమను పూర్తిస్థాయిలో రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని కోరారు. ఈ సందర్భంగా సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ 2008 డిఎస్‌సి ద్వారా ఎంపికై మినిమం టైం స్కేల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మినిమం టైమ్స్ స్కేల్‌లో నియమించి కేవలం పది నెలల కాలానికి జీతాన్ని చెల్లిస్తూ వేసవి సెలవుల్లో రెండు నెలల కాలానికి జీతం లేకుండా ఖాళీగా ఉంచడం దారుణమన్నారు.

'టంగుటూరి విగ్రహం ఏర్పాటు చేయాలి'

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ప్రకాశం చౌక్‌లో టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రకాశం విగ్రహ నిర్మాణ కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక క్విట్ ఇండియా స్థూపం వద్ద ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశం విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ త్వరలో విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోతే ఉద్యమం చేస్తామని చెప్పారు.

సీడ్ బాల్స్‌తో చెట్ల పెంపకం : జెవివి

ప్రజాశక్తి - పాలకోడేరు

సీడ్ బాల్స్‌తో చెట్లను సులభంగా పెంచుకోవచ్చని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లుల శ్రీనివాస్ సూచించారు. జన విజ్ఞాన వేదిక, పాలకోడేరు శాఖా గ్రంథాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం కార్యక్రమం శనివారం ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా విద్యార్థులు పనస గింజలతో 'సీడ్ బాలే' తయారు చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ సీడ్ బాల్స్ సహాయంతో గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాలలో పండ్ల మొక్కలను సులభంగా పెంచొచ్చని సూచించారు. పిల్లలు ఈ విధంగా చిన్న వయస్సు నుండి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కనక దుర్గాభవాని మాట్లాడుతూ విదార్థులు జీవితంలో భయం వదిలి పట్టుదలతో ముందుకు సాగాలనిన్నారు. మహిళా పోలీసు శిరీష మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే వేధింపులను, సమస్యలను మహిళా పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పారు. ఆర్టిస్టు వెంకటేశ్వరరావు పిల్లలకు బొమ్మలు వేయడం నేర్పించారు.

రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - గణపవరం

శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సిపిఎం మండల కమిటీ నాయకులు పి.నరసింహమూర్తి, జి.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిపిఎం బృందం మండలంలోని కేశవరం, ముప్పర్తిపాడు గ్రామాల్లో పర్యటించి, తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు గోనె సంచల కోసం రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు సంచులు అందించలేకపోయారన్నారు. ధాన్యాన్ని గోనె సంచుల్లో నింపి 20 రోజులు గడుస్తున్నా మిల్లులకు తరలించలేదన్నారు. ఇప్పటికీ ధాన్యం రాశులు రోడ్డు పక్కన పుంతల గట్ల పైన ఉన్నాయన్నారు. నూక పేరుతో మిల్లర్లు రైతుల వద్ద కొనసాగిస్తున్న దోపిడీని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలమ్పర్తి రాముడు, కర్రి వెంకటరెడ్డి, ఐ.వెంకటరమణ, సిహెచ్ శ్రీను పాల్గొన్నారు.

కాళ్లకూరులో మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి - కాళ్ల

దేవస్థానానికి వచ్చే యాత్రికులకు, బాటసారులకు మజ్జిగ చలివేంద్రం ఎంతో ఉపయోగంగా ఉంటుందని దేవస్థానం ఇఒ ఎం.అరుణ్‌కుమార్ అన్నారు. కాళ్లకూరు వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేశారు. దేవస్థానం ఇఒ ఎం.అరుణ్‌కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండు వేసవిలో ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ దండు వెంకట కృష్ణంరాజు, మాజీ ఛైర్మన్ అడ్డాల గణపతిరాజు, ధర్మకర్త మండలి సభ్యులు బొర్రా సత్యనారాయణ పాల్గొన్నారు.ం

మానసిక, శారీరక వికాసానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ ఆధ్వర్యంలో కవురు శ్రీనివాస్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ మూడు రోజులుగా ఉత్సాహభరితంగా కొనసాగింది. శనివారం చివరిరోజు ఫైనల్లో తూర్పుగోదావరి జిల్లా బాలికల జట్టు కృష్ణా జిల్లా బాలికల జట్టుపై 55/43 పాయింట్ల తేడాతో గెలుపొంది విజేతగా నిలిచింది. బాలుర విభాగంలో కృష్ణా జిల్లా జట్టు తూర్పుగోదావరి జిల్లా జట్టు పై 62/40 పాయింట్ల తేడాతో గెలుపొంది విజేతగా నిలిచింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం విజేతలకు ట్రోఫీని అందించారు. తృతీయ స్థానం సాధించిన విజేతలను పతాకాలతో సత్కరించారు.

అభివృద్ధి పనులు వేగవంతం : ఎంపిపి చంటిరాజు

ప్రజాశక్తి - పాలకోడేరు

మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వేగవంతం చేయాలని పాలకోడేరు ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు) అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం.మురళీగంగాధర్, ఎంపిపి చంటిరాజు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంటి రాజు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే మంజూరైన నిధులను వినియోగించుకోవాలన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

జనసేన ఎంపిటిసి నేలపై కూర్చుని నిరసన

శృంగవృక్షం గ్రామానికి చెందిన జనసేన ఎంపిటిసి సవరం సత్యకృష్ణ నేలపై కూర్చుని మండల పరిషత్ సమావేశంలో నిరసన తెలిపారు. అనంతరం సత్యకృష్ణ మాట్లాడుతూ రెండేళ్లుగా గ్రామంలో రావిచెరువును అభివృద్ధి చేయాలని కోరుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలేదన్నారు.

కర్ణాటక సిఎం ప్రమాణస్వీకారానికి పాలకొల్లు పిసిసి నేతలు

ప్రజాశక్తి - పాలకొల్లు

కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధిరామయ్య ప్రమాణ స్వీకార మహోత్సవానికి పాలకొల్లుకు చెందిన పిసిసి సభ్యులు కొర్రగింజల హరికిరణ్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్‌లను శాసనసభ వద్ద కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాలకొల్లు మీడియాతో మాట్లాడారు.

తణుకు బార్ అసోసియేషన్, ఐలు హర్షం

ప్రజాశక్తి - తణుకు రూరల్

హైకోర్టు తాత్కాలిక సీజేగా జస్టిస్ ఎవి.శేషసాయి నియమించడం పట్ల తణుకు బార్ అసోసియేషన్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) హర్షం వ్యక్తం చేసింది. స్థానిక బార్ అసోసియేషన్ హాలు వద్ద తణుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జస్టిస్ ఎవి.శేషసాయి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమితులు కావడం చాలా సంతోషకరమన్నారు.

పాలకోడేరులో ఈదురుగాలులు, వర్షం

ప్రజాశక్తి - పాలకోడేరు

మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో కురిసిన వర్షానికి పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. దీంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్ కో సిబ్బంది శనివారం ఉదయం నుంచి సరఫరాను పునరుద్ధరించే పనిలో నిమఘ్నమయ్యారు. దాదాపు అన్ని గ్రామాల్లో సరఫరా పునరుద్ధరించాలని ఎఇ అప్పారావు తెలిపారు.

'ప్రజా సంక్షేమానికి వైసిపి కృషి'

పాలకోడేరు : ప్రభుత్వం అధికారం చేపట్టి నాటి నుంచి ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. వేంద్ర గ్రామంలో ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణ రాజు(చంటి రాజు) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పివిఎల్ పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : పాలకొల్లు రూరల్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌సి, జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హులందరికీ పథకాలు అందిస్తామని చెప్పారు.

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన శ్రీమతి పంజా పద్మ, భర్త : నారాయణరావు, డోర్ నెం.1-115, పదమటిపాటెం, కొనితివాడ గ్రామం శివారు, వీరవాసరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, వాస్తవ్యులు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు అయిన శ్రీమతి పంజా పద్మ, భర్త : నారాయణరావు గారికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, విస్సాకోడేరు గ్రామం, నవీన డోర్ నెం.3-58 వద్ద ఉన్న 132-7/9 చ॥గ॥ల ఖాళీ స్థలమునకు చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.1797/1994, తేది.27-05-1994, ఎస్ఆర్ఓ భీమవరం పరిధిలోగల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్‌లను జిరాక్స్ నిమిత్తం ది.03-03-2023 తేదిన ఒక కవరులో పెట్టుకుని తన ఇంటి వద్దనుండి నవుడూరు సెంటర్‌కి వెళ్తుండగా సదరు డాక్యుమెంట్స్ పెట్టిన కవరు జారిపడిపోయినది. నా క్లయింటు మార్గమధ్యలోను, పరిసర ప్రాంతాలలో వెదికినారు. అయినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల నా క్లయింటు అయిన శ్రీమతి పంజా పద్మ, భర్త : నారాయణరావు గారి అడ్రస్‌కు తెలియపర్చగలరని కోరుచున్నారు.

బొక్కా చంద్రశేఖర రావు
అడ్వకేట్
తాలూకా ఆఫీసు ఎదురుగా, భీమవరం
ప॥గో॥జిల్లా, ఆంప్ర. సెల్ : 94911 72663

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి :: ఏలూరు
ఒ.యస్.నెం. 477/2014

బిట్వీన్:
మెట్టపల్లి సాంబమూర్తి ...వాది
మరియు
కంతా రామారావు వగైరాలు ...ప్రతివాదులు

వాది దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల దావాలో 13వ ప్రతివాది అయిన భవిరిశెట్టి రవి కుమార్, తండ్రి: నాగేశ్వరరావు, డో.నెం. 9-328, సాయిబాబా టెంపుల్ దగ్గర, చింతలపూడి, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా వారిపై కోర్టులో **ది.13-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును.** లేని ఎడల సదరు దావా తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
ఏలూరు, 20-5-23. అడ్వకేట్స్, శ్రీరామ నివాస్, అశోక నగర్, ఏలూరు.

In The Court Of The Addl. Senior Civil Judge :: Eluru
H.M.O.P.No. 99/2022

Between:
Sri Karnati Ramu
...Petitioner
AND
Smt. Karnati Mariyamma @ Ibba Mariyamma
...Resopndent

పై నెంబరు పిటీషనులో మీరు రెస్పాండెంటు అయి ఉన్నారు. కర్నాటి మరియమ్మ @ ఇబ్బ మరియమ్మ, భర్త: రాము, తండ్రి: ఇబ్బ భద్రాచలం, వయస్సు 33 సం॥లు, R/o. D.No. 7-39, Kota RamachandraPuram, Buttayagude (M), Eluru District అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 15-06-2023న వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.** లేని ఎడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

యర్రా సురేష్
ఏలూరు, అడ్వకేట్, ఏలూరు.
20-5-23. సెల్: 94904 33134

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా యావత్తు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన **శ్రీమతి నారిపాటి భువనేశ్వరి దేవి, భర్త: రాజేష్** అను వారు నాకు అందించిన సమాచారం మేరకు ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు తాడేపల్లిగూడెం గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు జరుగుచున్నటువంటి **ఓ.ఎస్.నెం. 47/2022** అను దావా విషయమై ప్రతివాది అయినటువంటి శ్రీ **బట్టు లక్ష్మీ వరవీర కుమార్,** తండ్రి: లేటు చంద్రయ్య అను వారు ప్రతివాదిగా ఉండి పైన తెలిపిన దావా నెంబరు 47/22 నందు నోటీసు పుచ్చుకొనకుండా తప్పించుకొనుచు కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వారు తీసుకోవలసినటువంటి నోటీసులను పేపరు పబ్లికేషన్ ద్వారా ఆర్డరు ఇచ్చియున్నందున సదరు నోటీసులను ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. పైన తెలిపిన దావా ది.15-06-2023 నాటికి పై ప్రతివాది హాజరు కొరకు వాయిదా పడి యున్నందున సదరు ప్రతివాది **ది. 15-06-2023వ తేదీన తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉదయం గం॥10:00 ని॥లకు స్వయంగా గాని, మరి ఏదైనా అర్హత కలిగిన వ్యక్తి ద్వారా హాజరు కావాల్సిందిగా తెలియజేయడమైనది.** మీరు హాజరు కాకుండా గుజస్తు చేసిన ఎడల శ్రీ కోర్టు వారు తీసుకొను తదుపరి చర్యలకు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మాకా శ్రీనివాసరావు
తాడేపల్లిగూడెం, న్యాయవాది, తాడేపల్లిగూడెం.
20-5-23. సెల్: 98480 27853

నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేయొద్దు

తహశీల్దార్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి - తణుకు రూరల్

కార్పొరేట్, ప్రయివేట్ స్కూళ్లు, కాలేజీల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ పిఎన్‌డి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం వస్తుందంటే విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల గురించి బయపడి పోతున్నారన్నారు. ఏటా కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలు ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచేస్తున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా స్కూళ్లు, కాలేజీల్లో పుస్తకాలు, యూనిఫామ్స్, సెలవులలో డిజిటల్ క్లాస్లు, కోచింగ్స్ వంటివి నిర్వహించి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. మూడు నెలలకోసారి అధికారులు, ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గార రంగారావు, మునిస్వామి, పి.దక్షిణామూర్తి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి - తణుకు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద మనసుతో సిఎం సహాయనిధి నిధులు విడుదల చేసి నిరుపేదలను ఆదుకుంటున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఒరిగేడు, అర్జునపాలెంకు చెందిన ఇద్దరికి ఆరు లక్షల రూపాయల సిఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరోగ్యశ్రీలో అన్ని రకాల జబ్బులను చేర్చామని, ఇకనుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబమూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆర్థికంగా ఎదిగి చిరునవ్వులతో జీవించాలన్నదే సిఎం దఢ సంకల్పమని చెప్పారు. కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా యావత్తు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన **శ్రీమతి నారిపాటి భువనేశ్వరి దేవి, భర్త: రాజేష్** అను వారు నాకు అందించిన సమాచారం మేరకు ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు తాడేపల్లిగూడెం గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు జరుగుచున్నటువంటి **ఐ.ఎ.నెం.413/2022** అను దావా విషయమై ప్రతివాది అయినటువంటి **శ్రీ బట్టు లక్ష్మీ వరవీర కుమార్,** తండ్రి: లేటు చంద్రయ్య అను వారు ప్రతివాదిగా ఉండి పైన తెలిపిన దావా ఐ.ఎ.నెం.413/2022 నందు నోటీసు పుచ్చుకొనకుండా తప్పించుకొనుచు కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వారు తీసుకోవలసినటువంటి నోటీసులను పేపరు పబ్లికేషన్ ద్వారా ఆర్డరు ఇచ్చియున్నందున సదరు నోటీసులను ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. పైన తెలిపిన దావా ది.15-06-2023 నాటికి పై ప్రతివాది హాజరు కొరకు వాయిదా పడి యున్నందున సదరు ప్రతివాది **ది. 15-06-2023వ తేదీన తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉదయం గం॥10:00 ని॥లకు స్వయంగా గాని, మరి ఏదైనా అర్హత కలిగిన వ్యక్తి ద్వారా హాజరు కావాల్సిందిగా తెలియజేయడమైనది.** మీరు హాజరు కాకుండా గుజస్తు చేసిన ఎడల శ్రీ కోర్టు వారు తీసుకొను తదుపరి చర్యలకు బాద్యులు కాగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మాకా శ్రీనివాసరావు
తాడేపల్లిగూడెం, న్యాయవాది, తాడేపల్లిగూడెం.
20-5-23. సెల్: 98480 27853

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా యావత్తు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన **శ్రీమతి నారిపాటి భువనేశ్వరి దేవి, భర్త: రాజేష్** అను వారు నాకు అందించిన సమాచారం మేరకు ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు తాడేపల్లిగూడెం గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు జరుగుచున్నటువంటి **ఐ.ఎ.నెం.93/2022** అను దావా విషయమై ప్రతివాది అయినటువంటి **శ్రీ బట్టు లక్ష్మీ వరవీర కుమార్,** తండ్రి: లేటు చంద్రయ్య అను వారు ప్రతివాదిగా ఉండి పైన తెలిపిన దావా ఐ.ఎ.నెం.93/2022 నందు నోటీసు పుచ్చుకొనకుండా తప్పించుకొనుచు కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వారు తీసుకోవలసినటువంటి నోటీసులను పేపరు పబ్లికేషన్ ద్వారా ఆర్డరు ఇచ్చియున్నందున సదరు నోటీసులను ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. పైన తెలిపిన దావా ది.15-06-2023 నాటికి పై ప్రతివాది హాజరు కొరకు వాయిదా పడి యున్నందున సదరు ప్రతివాది **ది. 15-06-2023వ తేదీన తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉదయం గం॥10:00 ని॥లకు స్వయంగా గాని, మరి ఏదైనా అర్హత కలిగిన వ్యక్తి ద్వారా హాజరు కావాల్సిందిగా తెలియజేయడమైనది.** మీరు హాజరు కాకుండా గుజస్తు చేసిన ఎడల శ్రీ కోర్టు వారు తీసుకొను తదుపరి చర్యలకు బాద్యులు కాగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మాకా శ్రీనివాసరావు
తాడేపల్లిగూడెం, న్యాయవాది, తాడేపల్లిగూడెం.
20-5-23. సెల్: 98480 27853

ప్రకటన

నా క్లయింటు ప॥గో॥జిల్లా, తాడేపల్లిగూడెం పట్టణ వాస్తవ్యులు **అడపా సూరయ్య గారి కుమార్డు నరశింహమూర్తి** గారు ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని సదరు జిల్లా, సదరు పట్టణం వాస్తవ్యులు అల్లూరి రామారావు గారి కుమారుడు (1) శ్రీరామచంద్రమూర్తి (2) అల్లూరి చక్రవర్తి గారి భార్య జయలక్ష్మి వీరి కుమార్తెలు (3) లక్ష్మీతేజశ్వి (4) లక్ష్మి యశశ్వి (5) లక్ష్మి మనశ్వి (6) వజ్జా శ్రీనివాసరావు గారి భార్య విజయలక్ష్మి (7) వల్లభనేని రామారావు గారి భార్య కృష్ణకుమారి గార్ల వద్ద క్రయం పొంది క్రియ ఎగ్రిమెంటు వ్రాయించుకొని వున్నారు. ఎవరికైనా అభ్యంతరములు హక్కులు ఉన్న ఎడల 7 రోజులలోగా తెలియపరచవలెను. లేని ఎడల ఎవ్వరికీ ఎట్టి హక్కులు, అభ్యంతరములు లేవని భావించి రిజిస్ట్రేషను చేయించుకొందురు.

<u>షెడ్యూలు:</u> ప॥గో॥జిల్లా, తాడేపల్లిగూడెం సబ్.డి., తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 4వ వార్డు, 4వ బ్లాకు, తాడేపల్లిగూడెం రి.స.నెం. 188/6 భూమి, ఆర్.ఓ.సి.నెం. 10834183, జి.యస్.నెంబరుగా లే-అవుట్ కాబడిన ప్లాను దాఖలా ప్లాటు నెం.6రు స్థలము చ॥గ॥286-2/3 లున్ను, ప్లాటు నెం.7రు స్థలము చ॥గ॥286-2/3లును వెరసి చ॥గ॥573-32లు స్థలం.

వై.జనార్థన
తాడేపల్లిగూడెం, అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
20-5-23. సెల్: 94404 56943